క్లుప్తంగా

వైఎస్‌ జగన్‌ను కలిసిన దేవ



మాజీ సీఎం వైఎస్‌ జగన్‌తో దేవ

ఒంగోలు సిటీ: మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌ సీపీ అధ్యక్షుడు వైఎస్‌ జగన్‌మోహ న్‌రెడ్డిని మంగళవారం తాడేపల్లిలోని ఆ పార్టీ కార్యాలయంలో ఒంగోలు నియోజకవర్గ యూత్‌ విభాగం అధ్యక్షుడు మల్లిశెట్టి దేవ మర్యాదపూర్వకంగా కలిశారు.

లబ్ధిదారులకు పింఛన్‌ల పంపిణీ

చీమకుర్తి రూరల్‌: మండలంలోని 17 సచివా లయాల పరిధిలో 5953 మంది లబ్ధిదారులు ఉండగా 5611 మందికి మంగళవారం పింఛ న్‌లు పంపిణీ చేసినట్లు ఎంపీడీవో కే రాఘ వేంద్ర తెలిపారు.

సంతనూతలపాడులో..

సంతనూతలపాడు: మండలంలో మంగ ళవారం 93.58 శాతం ఎన్టీఆర్‌ భరోసా పెన్షన్లు పంపిణీ చేసినట్లు ఎంపీడీవో డీ సురేష్‌ బాబు తెలిపారు. 6618 పెన్షన్లకు గాను 6193 మందికి ఈ పెన్షన్‌ పంపిణీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. మండలంలో రూ.2,85,21,500కు గాను రూ.2,65,37,500 లబ్ధిదారులకు ఈ ఎన్టీఆర్‌ భరోసా పెన్షన్లు పంపిణీ చేసినట్లు వెల్లడిం చారు. సంతనూతలపాడు మండలం మంగ మూరు తదితర గ్రామాల్లో జరిగే పెన్షన్ల పం పిణీ కార్యక్రమాన్ని ఎంపీడీవో సురేష్‌ బాబు పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎన్‌.ప్రతాప్‌ కుమార్‌ తదితరులు పాల్గొన్నారు.

స్కూల్‌ బస్సుల ఆకస్మిక తనిఖీ

మద్దిపాడు: మండల కేంద్రం మద్దిపాడులోని ప్రైవేటు పాఠశాలల బస్సులను ఎస్‌ఐ శివరా మయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతి బస్సు రిజిస్ట్రేషన్‌ డాక్యుమెంట్‌లు, ఫిట్నెస్‌ సర్టిఫికెట్‌ ఇన్సూరెన్స్‌, పొల్యూషన్‌ సర్టిఫికెట్లు బస్సు నడిపే డ్రైవర్‌ లైసెన్సులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల యాజమాన్యం డ్రైవర్ల పై నిఘా ఉంచాలని, తాగి బస్సులు నడపకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరిమితికి మించి విద్యార్థులను బస్సు ఎక్కించరాదని, రోడ్డు మలుపుల వద్ద జాగ్ర త్తలు తీసుకుని బస్సు నడపాలని ఆయన సూచించారు. నిబంధనలు పాటించని పాఠ శాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు.

నేడు శ్రీగిరిలో ప్రత్యేక పూజలు

ఒంగోలు మెట్రో: శ్రీగిరి క్షేత్ర పాలకుడైన అభయాంజనేయ స్వామి ఆగమన ఆరాధనో త్సవాలు బుధవారం నుంచి 4వ తేదీ వరకు జరుగుతాయని కుర్తాళం సిద్ధేశ్వరీ పీఠ పరిపా లిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్‌ ఆలూరు ఝాన్సీరాణి, అర్చిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలాదేవి, కార్యనిర్వహణ ధర్మకర్త సీవీ రామకృష్ణారావు తెలిపారు. ఆరాధనోత్స వాల్లో భాగంగా బుధవారం ఉదయం 7 గం టలకు అభయాంజనేయ స్వామి వారికి అభిషేకం, 108 సార్లు హనుమాన్‌ చాలీసా పారాయణం జరుగుతుందన్నారు.

డ్రంక్‌ అండ్‌ డ్రైవ్‌ కేసులో రూ.10 వేల జరిమానా

సంతనూతలపాడు: మండల కేంద్రంలో ఆది వారం అర్ధరాత్రి ఒంగోలు రూరల్‌ సీఐ ఎన్‌ శ్రీకాంత్‌ బాబు వాహన తనిఖీ లో భాగంగా సంతనూతలపాడు బస్టాండ్‌ సెంటర్‌ వద్ద పేర్నమిట్టకు చెందిన ఆటో డ్రైవర్‌ వడాల నాగరాజు మద్యం తాగి, లైసెన్స్‌ లేకుండా వాహనం నడుపుతుండగా అతడిని అదుపు లోకి తీసుకుని ఒంగోలులోని కోర్టులో హాజరుపరిచారు. మంగళవారం న్యాయ మూర్తి ఆటోడ్రైవర్‌కు రూ.10 వేల జరిమానా విధించినట్లు ఆయన తెలిపారు.

రాయప్రోలు సుబ్బారావుపై ప్రసంగం



సుబ్బారావు జీవిత విశేషాలు వివరిస్తున్న పొన్నూరు

ఒంగోలు మెట్రో: నగరానికి చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు పొన్నూరు వెంకట శ్రీనివాసులు భావ కవిత పితామహుడు రాయప్రోలు సుబ్బారావు వర్ధంతి సందర్భం గా ఆకాశవాణి విజయవాడ కేంద్రంగా సోమవారం ప్రసంగించారు. సుబ్బారావు జీవిత విశేషాలను వివరించారు.

ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం



మాట్లాడుతున్న డాక్టర్‌ చాపల వంశీకృష్ణ



మద్దిపాడు పీహెచ్‌సీ డాక్టర్లను సన్మానిస్తున్న వైద్యశాఖ సిబ్బంది

ఒంగోలు మెట్రో: దివంగత డాక్టర్‌ బిదాన్‌ చంద్ర రాయ్‌ సంస్మరణార్థం జూలై 1వ తేదీన జాతీయ వైద్యుల దినోత్సవంగా జరుపుకుంటున్నామని, ఆ సందర్భాన్ని పురస్కరించుకొని వాసవీ క్లబ్‌ ఒంగోలు సిటిజన్స్‌ స్థానికంగా ఉన్న సేవాతత్ప రత కలిగిన వైద్యులను సత్కరించుకోవడం, ఇదే రోజు చార్టెడ్‌ అకౌంటెంట్స్‌ డే సందర్భంగా చార్టెడ్‌ అకౌంటెంట్స్‌ను సన్మానించుకోవడం ఆనందంగా ఉందని వాసవి క్లబ్‌ ఒంగోలు సిటిజన్స్‌ అధ్య క్షుడు భూమ శ్రీనివాసులు తెలిపారు. ఈ సంద ర్భంగా ప్రముఖ వైద్యులు, మాధవి హాస్పిటల్స్‌ అధినేత డాక్టర్‌ దుగ్గి బాలసుబ్రహ్మణ్యం, చార్టెడ్‌ అకౌంటెంట్‌ కొనిజేటి కృష్ణ కిషోర్‌ను ఘనంగా సన్మానించారు. వాసవి క్లబ్‌ ఒంగోలు సిటిజన్‌ అధ్యక్షుడు భూమా శ్రీనివాసులు, కార్యదర్శి మద్దాలి శివప్రసాద్‌, కోశాధికారి బియ్యపు సంపత్‌ కుమార్‌, చీదెళ్ల వెంకట ప్రసాద్‌, క్లబ్‌ మాజీ అధ్య క్షుడు రాధారమణ గుప్తా పాల్గొన్నారు.

వైద్యులను సన్మానించిన వైద్యశాఖ సిబ్బంది

మద్దిపాడు: స్థానిక పీహెచ్‌సీ కేంద్రంలో పనిచే స్తున్న డాక్టర్‌లను వైద్య సిబ్బంది మంగళవారం సన్మానించారు. జూలై 1వ తేదీ జాతీయ డాక్టర్స్‌డే సందర్భంగా కార్యక్రమాన్ని వైద్యశాఖ సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్‌ శ్రావణ్‌ మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రుల్లో డాక్టర్‌లు నిస్వార్థంగా ప్రజలకు సేవలు అందిస్తున్నార న్నారు. ప్రజలకు డాక్టర్లపై నమ్మకం పెరిగేలా చూసుకోవాలని, ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చే వారు ఎక్కువ శాతం పేదలై ఉంటారని, వారిని జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్యశాఖ సిబ్బంది డాక్టర్‌ శ్రావణ, డాక్టర్‌ ఆనందమోహన్‌, డాక్టర్‌ వినీల, డాక్టర్‌ జగ దీష్‌బాబు, డాక్టర్‌ అన్వేష్‌, డాక్టర్‌ కల్యాణ చక్ర వర్తి, డాక్టర్‌ హకీమ్‌, పీహెచ్‌సీ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

వైద్యం వృత్తి కాదు..సామాజిక బాధ్యత

ఒంగోలు టౌన్‌: వైద్యాన్ని వృత్తిగా కాకుండా సామాజిక బాధ్యతగా భావిస్తూ ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న వైద్యులు ఎంతోమంది ఉన్నారని శ్రీరాం సూపర్‌ స్పెషాలిటీ హాస్పటల్స్‌ నిర్వాహకులు డాక్టర్‌ చాపల వంశీకృష్ణ చెప్పారు. మంగళవారం హాస్పిటల్లో నిర్వహించిన జాతీయ వైద్యుల దినోత్సవంలో ఆయన మాట్లాడారు. వైద్య వృత్తి పవిత్రమైందని చెప్పారు. నగరంలో 13 సంవత్సరాలుగా శ్రీరాం హాస్పిటల్‌ వైద్య సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. సుగర్‌, థైరా యిడ్‌, గర్భిణులకు స్కానింగ్‌ పరీక్షలు, ఈసీజీ, పాదాల నరాల స్పర్శ తదితర 11 రకాల పరీక్ష లను ఉచితంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా కేక్‌ కట్‌ చేసి వైద్యులకు శుభా కాంక్షలు తెలిపారు. స్త్రీ వ్యాధుల నిపుణురాలు చాపల శాంతకుమారి, న్యూరాలజిస్ట్‌ డాక్టర్‌ షేక్‌ వలిబాబు, జనరల్‌ ఫిజీషియన్‌ డాక్టర్‌ ధీరజ్‌ బాబు, వివిధ విభాగాలకు చెందిన వైద్యులు దోనే సృజన్‌, కుమార్‌ వర్మ, పుసులేటి సుధీర్‌, టి.సాయిప్రసాద్‌, సరయు, సమీర్‌, సౌమిత్ర పల్లవ్‌, పొక్కిన ఏడుకొండలు పాల్గొన్నారు.

వైద్యసేవలకు గుర్తింపు డాక్టర్‌ జవహర్‌ పురస్కారం

చీమకుర్తి: వైద్యరంగంలో విశేష సేవలందించిన డాక్టర్‌ కోదండరామిరెడ్డికి లయన్స్‌క్లబ్‌ వ్యవస్థా పకుడు డాక్టర్‌ బీ.జవహర్‌ పేరు మీద ఏర్పాటు చేసిన డాక్టర్‌ బంద జవహర్‌ వైద్య పుర స్కారాన్ని అందించారు. మంగళవారం రాత్రి చీమకుర్తిలో డాక్టర్స్‌డే సందర్భంగా ఈ వైద్య పురస్కారాన్ని డాక్టర్‌ బీ.జవహర్‌ చేతులు మీదుగా అందించారు. కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ వైద్యసేవలో దాదాపు 30 సంవత్సరాల పాటు వైద్యసేవలందించిన డాక్టర్‌ బీ.జవహర్‌ తన పేరుమీద డాక్టర్‌ వృత్తిలో సేవలందించిన వారిని గుర్తించి అవార్డులను ఇవ్వడం అభినందనీయమన్నారు. అనంతరం కోదండరామిరెడ్డి దంపతులను ఈ సందర్భం గా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలి పారు. కార్యక్రమంలో చలువాది బదరీనారా యణ, లయన్స్‌క్లబ్‌ నిర్వాహకులు విజయకు మార్‌రెడ్డి, నూనె హేమసుందరరావు, జేవీవీ నాయకులు నల్లూరి వెంకటేశ్వరరావు, చలువాది రమేష్‌, స్థానికులు పాల్గొన్నారు.



డాక్టర్‌ను సన్మానిస్తున్న వాసవీ క్లబ్‌ సభ్యులు



డాక్టర్‌ కోదండరామిరెడ్డికి వైద్య పురస్కారం అందిస్తున్న డాక్టర్‌ జవహర్‌

రోటరీ సేవలకు 8 అవార్డులు



అవార్డు అందుకుంటున్న రోటరీ క్లబ్‌ నిర్వాహకులు

చీమకుర్తి: చీమకుర్తి రోటరీ క్లబ్‌ తరపున అందిం చిన సేవలకు గాను ఆంధ్ర, తెలంగాణ రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవం లో 8 అవార్డులు వచ్చినట్లు క్లబ్‌ అధ్యక్ష, కార్యద ర్శులు కడవా రామకృష్ణ, కే.సుధాకర్‌ తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లో అందించిన అవా ర్డుల ప్రదానోత్సవంలో ఈ అవార్డులను అందు కున్నట్లు తెలిపారు. చీమకుర్తి మండలంలో రోట రీక్లబ్‌ తరఫున మహాప్రస్థానం, మినీ బాలోత్స వం, కుట్టు మిషన్‌లు, సైకిళ్ల పంపిణీతో పాటు పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి నందుకు గుర్తుగా అవార్డులు వచ్చినట్లు తెలి పారు. ఈ సందర్భంగా రోటరీక్లబ్‌ నిర్వాహకు లను స్థానికులు అభినందించారు.

శ్రీనివాసాచారికి ఘన సన్మానం



శ్రీనివాసాచారిని సన్మానిస్తున్న విశ్వబ్రాహ్మణ సంఘు నాయకులు

ఒంగోలు మెట్రో: ప్రకాశం జిల్లా విశ్వబ్రా హ్మణ సంఘం ఒంగోలు నగర కమిటీ ఆర్గనై జింగ్‌ సెక్రటరీ చిరమణి సుధాకర్‌ ఆధ్వర్యం లో నగరంలోని స్థానిక మంగమూరు రోడ్డులో కీనల శ్రీనివాసాచారిని మంగళవారం ఘనం గా సన్మానించారు. విశ్వబ్రాహ్మణ సంఘ జిల్లా అధ్యక్షుడు పీఎస్‌ బాబు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు విశ్వబ్రాహ్మణ సంఘ పెద్దలు, యువకులు పాల్గొని సంఘానికి శ్రీనివాసాచారి చేసిన సేవలను కొనియాడారు. శ్రీనివాసాచారి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచిన సంఘ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్‌ కొండూరు విశ్వక్సే న్‌, జిల్లా గౌరవ సలహాదారులు కందుకూరు శ్రీనివాసాచార్యులు, ఆదిమూలం సుబ్బారావు, జిల్లా కోశాధికారి పావులూరి బ్రాహ్మణాచారి, ఉండవల్లి సుధాకర్‌, రత్నాచా రి, గోనుగుంట కుమార్‌, ఆలూరు సురేష్‌, సున్నం లక్ష్మి, నూతలపాటి శ్రీలక్ష్మి, పాటేళ్ల సుబ్రహ్మణ్యం, వినోద్‌, మేడూరి సాయికు మార్‌ పాల్గొన్నారు.

వృద్ధులు ‘పరేషన్‌’!



కొమరోలులో రేషన్‌ సరుకులు మోసుకెళ్తున్న వృద్ధులు

కొమరోలు: వైఎస్సార్‌ సీపీ ప్రభుత్వ హయాంలో ఎండీయూ వాహనాల ద్వారా ఇంటింటికీ రేషన్‌ అందించే ప్రక్రియను కూటమి ప్రభుత్వం ఇటీ వల నిలిపేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమం లోనే 60 ఏళ్ల పైబడిన వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దే రేషన్‌ బియ్యం అందించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అయితే ప్రభుత్వ ఆదేశాలు ఒకటీఅరా దుకాణాల డీలర్లు తప్ప మిగిలిన వారు పాటించడం లేదు. జూలై నెలకు సంబంధించిన రేషన్‌ సరుకులను 60 ఏళ్ల పైబడిన వృద్ధులకు గత నెల 26వ తేదీ నుం చి డీలర్ల ద్వారా ఇంటింటికి వెళ్లి అందించినట్లు కూటమి ప్రభుత్వం గొప్పగా చెప్పుకొంది. క్షేత్ర స్థాయిలో పరిస్థితులు మాత్రం అందుకు భిన్నం గా ఉన్నాయి. మంగళవారం నుంచి రేషన్‌ సరుకుల పంపిణీ ప్రారంభం కాగా, కొమరో లులో వృద్ధులు దుకాణాల వద్దకు క్యూకట్టారు. బియ్యం మూటలు నెత్తిన పెట్టుకుని ఊతకర్ర సహాయంతో ఇంటిబాట పట్టారు. ఇంటి వద్దకు బియ్యం తెచ్చివ్వకపోవడంతో తామే వచ్చి తీసుకెళ్తున్నామని కొమరోలు బీసీ కాలనీకి చెం దిన ఓబులమ్మ, చిన్నప్ప తెలిపారు.

మెప్మా ఆర్పీలకు ట్యాబ్‌ల పంపిణీ

చీమకుర్తి: మెప్మా ఆర్‌పీలకు ఎమ్మెల్యే బీఎస్‌ విజయకుమార్‌ మంగళవారం చీమకుర్తిలోని మున్సిపల్‌ కార్యాలయం వద్ద ట్యాబ్‌లు పం పిణీ చేశారు. సంక్షేమ పథకాలను అందిం చటంలో వాటిని సద్వినియోగం చేసుకో వాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మెప్మా పీడీ పీ.శ్రీహరి, కమిషనర్‌ వై.రామకృ ష్ణయ్య, మున్సిపల్‌ కౌన్సిలర్‌ తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలంతో కూడిన మార్కాపురం జిల్లా ఏర్పాటు చేయాలి

- సబ్‌ కలెక్టర్‌కు గౌడ సంఘం నాయకుల వినతి



సబ్‌ కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న గౌడ సంఘ నాయకులు

మార్కాపురం టౌన్‌: శ్రీశైలం, సున్నిపెంట ప్రాంతా లతో కలిపి మార్కాపురం నూతన జిల్లా ఏర్పాటు చేయాలని డివిజన్‌లోని గౌడ సంఘ నాయకులు మంగళవారం సబ్‌కలెక్టర్‌ సహదిత్‌ వెంకట త్రివినా గ్‌కు వినతిపత్రం అందజేశారు. వెలుగొండ ప్రాజెక్టు నీటి సరఫరా నిమిత్తం కొల్లంవాగు పరిసరాల్లో ఉన్న హెడ్‌ రెగ్యులేటర్‌ను నంద్యాల జిల్లా అట వీశాఖ పరిధి నుంచి తప్పించి మార్కాపురం డీఎఫ్‌ఓ పరిధిలోకి తీసుకొచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. నంద్యాల జిల్లా కేంద్రానికి శ్రీశైలం సుమారు 160 కిలోమీటర్ల దూరం ఉందని, అదే మార్కాపురానికి అయితే కేవలం 80 కిలోమీ టర్ల దూరంలో మాత్రమే ఉన్నందున శ్రీశైలం, సున్నిపెంటను మార్కాపురం జిల్లాలో కలిపే విధం గా చర్యలు తీసుకోవాలని కోరారు. లక్షలాది మం దికి జీవనాధారమైన వెలిగొండ ప్రాజెక్టు ద్వారా వచ్చే తాగు, సాగునీటికి సంబంధించి భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వానికి నివేదికలు పంపాలని విన్నవించారు. కార్యక్రమం లో మార్కాపురం గౌడ సంఘ అధ్యక్షుడు రం గస్వామి గౌడ్‌, నాయకులు లక్ష్మయ్య గౌడ్‌, నాగార్జు నగౌడ్‌, విజయభాస్కర్‌ గౌడ్‌, రాజశేఖర్‌ గౌడ్‌, శ్రీని వాసగౌడ్‌, సతీష్‌గౌడ్‌, రంగారావు గౌడ్‌, వెంకటే శ్వర్లు గౌడ్‌ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్‌ కార్మికుల భిక్షాటన

మార్కాపురం టౌన్‌: సమస్యల పరిష్కార సాధనలో భాగంగా మార్కాపురంలో మున్సిపల్‌ కార్మికులు మంగళవారం భిక్షాటన చేశారు. ఈ సందర్భంగా యూని యన్‌ నాయకులు సుబ్బరాయుడు, హరికృష్ణ, ఇమాంసా మాట్లాడుతూ.. ఇంజనీ రింగ్‌ కార్మికులకు నెలకు 21 వేల రూపాయల జీతం ఇవ్వాలని, మున్సిపల్‌ కార్మికు లందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్‌ చేశారు. రిటైర్‌ అయిన కార్మికుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని కోరారు. సమ స్యలు పరిష్కరించకపోతే ఏ క్షణంలోనైనా సమ్మెకు వెళ్తామని హెచ్చరించారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించేందుకు చొరవ చూపాలని కోరారు.

అట్రాసిటీ కమిటీకి దరఖాస్తుల ఆహ్వానం

మార్కాపురం టౌన్‌: డివిజన్‌ స్థాయిలో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్‌ మానిటరింగ్‌ కమిటీ సభ్యుల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఏఎస్‌డబ్ల్యుఓ ఎస్‌.అరుణ తెలిపారు. ఈ నెల 15వ తేదీలోగా మార్కాపురంలోని సహాయ సాంఘిక సంక్షేమ కార్యాలయానికి పంపాలని సూచించారు. షెడ్యూల్‌ కులాలు, తెగలు, సామాజిక సేవా దృక్పథం, పౌరహక్కుల చట్టం, హత్యా నిరోధక చట్టాలపై అవగాహన కలిగి ఉన్న ఎస్సీ, ఎస్టీలు అర్హులని స్పష్టం చేశారు. మాన్యువల్‌ స్కావెంజర్‌ కమిటీ ఏర్పా టుకు కూడా అర్హులైన సభ్యుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులు అనర్హులని తెలిపారు.

గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపరచుకోవాలి

- డీపీఓ గొట్టిపాటి వెంకట నాయుడు



మద్దిపాడులో డంపింగ్‌ యార్డును పరిశీలిస్తున్న డీపీఓ వెంకటనాయుడుతో సర్పంచ్‌ వెంకటేశ్వర్లు, గ్రామ కార్యదర్శి తదితరులు

మద్దిపాడు: గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపరచు కోవాలని డీపీఓ గొట్టిపాటి వెంకటనాయుడు అన్నారు. మద్దిపాడు ఎస్‌డబ్ల్యూ పీసీని, డంపింగ్‌ యార్డును మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌డబ్ల్యూ పీసీలను బాగు చేయించుకుని పునర్వినియోగం లోకి తీసుకురావాలని ఆదేశించారు. మద్దిపాడు ఎస్‌డబ్ల్యూ పీసీ నిర్వహణకు నలుగురు గ్రీన్‌ అంబా సిడర్‌లను నియమించుకోవాలని కార్యదర్శిని ఆదేశించారు. ఎస్‌డబ్ల్యూపీసీ నిర్వహణకు సహక రించాలని సర్పంచ్‌ మద్దిరాల వెంకటేశ్వర్లును, గ్రామంలోని పలువురు నాయకులను ఆయన కోరారు. కార్యక్రమంలో ఆయన వెంట మండల టీడీపీ అధ్యక్షుడు ఉప్పుగుండూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

9న జాతీయ సమ్మెను జయప్రదం చేయండి



కరపత్రాలు ప్రదర్శిస్తున్న ముఠా కార్మికులు

చీమకుర్తి: ఈనెల 9న చేపట్టనున్న జాతీయ సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ మం డల నాయకుడు పల్లాపల్లి ఆంజనేయులు కార్మికు లకు విజ్ఞప్తి చేశారు. చీమకుర్తి రైస్‌ గోడౌన్‌ ముఠా కార్మికులతో కలిసి మంగళవారం తమ డిమాం డ్‌ల సాధన కోసం ప్లకార్డులు ప్రదర్శించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ బ్రిటీష్‌కాలం నుంచి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి అమ లులోకి తీసుకొస్తున్న లేబర్‌కోడ్స్‌ చట్టాలను రద్దు చేయాలని డిమాండ్‌ చేశారు. ముఠా కార్మికులకు పెండింగ్‌లో ఉన్న మూడు నెలల బిల్లులు చెల్లిం చాలని, మరణించిన కార్మికులకు ఎక్స్‌గ్రేషియా కింద రూ.10 లక్షలు చెల్లించాలని డిమాండ్‌ చేశారు. కార్యక్రమంలో ముఠా కార్మికుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

కౌలు రైతు కార్డులు తీసుకోవాలి



మద్దిపాడులో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తున్న ఏఓ స్వర్ణలత



రైతులతో మాట్లాడుతున్న ఏఓ భాస్కర్‌



పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏవో

చీమకుర్తి రూరల్‌: మండలంలో ప్రతి కౌలు రైతు కూడా తప్పకుండా కౌలు రైతు కార్డులు తీసుకో వాలని మండల వ్యవసాయాధికారి డీవీ భాస్కర్‌ అన్నారు. పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మంగ ళవారం చంద్రపాడు పల్లామల్లి గ్రామాల్లో నిర్వహిం చారు. వారు మాట్లాడుతూ కౌలు రైతు కార్డులు తీసుకోవడం వలన ప్రతి కౌలు రైతుకు బ్యాంకుల ద్వారా రుణం కూడా మంజూరు చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయా ధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

పొగాకుకు ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలి

మద్దిపాడు: పొగాకు పంటను తగ్గించి ప్రత్యామ్నా యంగా మొక్కజొన్న, జొన్న, సజ్జ పంటలు వేసుకో వాలని, ఒకే పంట వేసి నష్టాలకు గురికావద్దని వ్యవ సాయాధికారిణి జి.స్వర్ణలత రైతులకు సూచించారు. మండలంలోని వెల్లంపల్లి, మద్దిపాడు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. కౌలు రైతులకు కౌలు కార్డులు ఇచ్చారు. హార్టీకల్చర్‌ ఆఫీసర్‌ సంధ్య మాట్లాడుతూ హైబ్రిడ్‌ కూరగాయలు పండించే రైతులకు రూ.9600, పూల తోటలకు రూ.8 వేలు ప్రభుత్వం రాయితీ ఇస్తున్నట్లు చెప్పారు. దీన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమం లో ఆయా గ్రామాల రైతుల వెల్లంపల్లి వీఏఏ సాగర్‌, మద్దిపాడు వీఏఏ శిరీష పాల్గొన్నారు.

విత్తనశుద్ధితో అధిక దిగుబడులు

కొత్తపట్నం: విత్తనశుద్ధి చేస్తే అధిక దిగుబడులు వస్తా యని, వేసే ప్రతీ పంటకు విత్తనశుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి జి.కిషోర్‌ బాబు అన్నారు. మండలంలోని రంగాయపాలెం, పిన్నివారిపాలెం గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తనశుద్ధి చేస్తే తెగు లను కొంత వరకు అరికట్టవచ్చన్నారు. వేరుశనగ పంటలో తెగుళ్లు, చీడపీడల గురించి తగు సూచనలు చేశారు. ప్రస్తుతం ట్రైకోడేర్మా విరిడి సబ్సిడీతో అం దిస్తున్నామని, వేపే నూనె కూడా సరఫరా చేస్తున్నామని చెప్పారు. జిల్లా వనరుల కేంద్రం నుం చి వచ్చిన ఏవో శేషమ్మ మాట్లాడుతూ పంట వేసిన వెంటనే అధిక రసాయనాలు వాడకుండా వేప గిం జల కషాయం వంటివి వాడి పురుగుల ఉధృతిని కొంత మేర తగ్గించవచ్చని వివరించారు. ఎక్కువ పురుగుమందులు వాడకుండా తగిన మోతాదులోనే వాడుకోవాలని సూచించారు. అనంతరం పాదర్తిలో ఉన్న వేరుశనగ పంటలను పరిశీలించారు. ఏఈవో అజయ్‌కుమార్‌, వీఏఏ నవ్య, ఏపీసీఎన్‌ఎఫ్‌ సిబ్బం ది, వెటర్నరీ అసిస్టెంట్‌ పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

కొత్తపట్నం: ఆశా కార్యకర్తల నియామకానికి ఈ నెల 6వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని పీహెచ్‌సీ డాక్టర్‌ శ్రావ్య సూచించారు. మండలం లోని మోటుమాల పంచాయతీ పరిధి బీరంగుం టలో–1, కొత్తపట్నం రెడ్డిపాలెంలో–1 చొప్పున పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకో వాలని కోరారు.